# 12

# ఏలీయా

# దేవుని ఒక మనిషి సైన్యము

*మూల వాక్యము: 1 రాజులు 16:29–22:40*

"తనకు పూర్ణంగా సమర్పించుకొన్న ఒకని ద్వారా దేవుడేమి చేయగలడో లోకము యింకను చూడలేదనే" రిమార్కును యిప్పటికి కొంత కాలముగా నేను వింటున్నాను.

సరి, అది అలాగయ్యింది మరియు అది అలా కాలేదు. ఒక భావంలో ఆ ప్రతిపాదన నిజమేననుకో; ఎంత సమర్పించుకొన్నవాడైన ఏ నరుడును సర్వశక్తుని దేవుని యొక్క మహా శక్తిని పూర్తిగా వ్యయపర్చలేదు. ఏదియెలాగున్నా, యింకొక భావంలో, యిలా స్థిరపర్చటం నిజము కాదని మనము చెప్పవచ్చు. అప్పుడప్పుడు, విమర్శ ఎంతైనా, సమర్పణ ఎంతైనా, దాని తగులుబడి ఎంతైనా, ఒక వ్యక్తి ద్వారా దేవుడు ఏమి చేయగలడో మనకు చూపటానికి దేవునితో నమ్మకంగా నడవడానికి కోరుకున్న ఒక నమ్మకమైన వ్యక్తి వస్తూ ఉంటాడు. హనోకు (ఆదికాండము 5:22), మోషే (ద్వితీయోపదేశకాండము 34:10), ఏలీయా (2 రాజులు 2:12), మరియు పౌలు (అపోస్తలుల కార్యములు 26:16–18) అనేవారు ఉదాహరణలుగా నిలుస్తారు. దేవుని వాక్యంలో దృష్టికి గోచరమయ్యే ప్రదేశపు చదునుకు విరోధంగా మంచు కప్పిన పర్వతాలువలె వారు తేటగా కనుపిస్తారు.

ఆత్మసంబంధమైన శక్తివంతమైనవారిలో ఒకడు ఏలీయా, ఇశ్రాయేలీయుల నాయకులనుండి మనము నేర్చుకోడానికి కొనసాగిస్తూ ఉండగా మనము ఏలీయాను గూర్చి చర్చించాలి. లేఖనముల పుటలలోనికి "తుఫానులో" అతడు వస్తాడు. మరియు "సుడిగాలిలో" అతడు వెళ్లిపోతాడని ఒకతను అన్నాడు. పిడుగువలె శీఘ్రముగా అహాబు రాజ దర్బారులో విరుచుకుపడి విగ్రహారాధనను బహిరంగంగా ఆక్షేపించి వర్ష లేమిని ప్రవచించాడు.

"మనవంటి స్వభావముగల మనుష్యుడే" అని లేఖనములు అతనిని సూచిస్తున్నాయి (యాకోబు 5:17); అయినను, పాత నిబంధన యొక్క మహా గొప్ప ప్రవక్తలలో నిస్సందేహంగా అతడు ఒక్కడైయున్నాడు. తప్పిపోని విశ్వాసము, అలుపులేని విధేయత దేవుడనుగ్రహించిన బాధ్యతపట్ల నిశ్చలమైన అనుసరణ కలిగిన మనుష్యుడైయున్నాడు.

దేవుడు పంపినది ప్రతికూలమైన వాతావరణమైయున్నందున, ప్రేమ యొక్క సౌందర్యము, శక్తిమీద గాని లేక అనుకూలమైన ఆలోచన యొక్క విలువపై గాని దీర్ఘమైన చర్చ చేయలేదు; సత్యము యొక్క అధికారాన్ని అద్భుతరీతిగా అతడు ప్రదర్శించాడు.

నూతన ప్రత్యక్షతను అతడు తేలేదు, కాని, ముందుగానే యివ్వబడిన ప్రత్యక్షతను అతడు బలపరచాడు. అతడు ఉపదేశకుడు కాడు, కాని ఒక సంస్కర్త – స్థానిక సువార్తికుడు కాడు, కాని దేశ సంచారియైన ప్రసంగీకుడైయున్నాడు.

అతని జీవితముతో, అతడు దేవునితో నడచిన నడకతో, దేవుడు ఎంతగా ఆనందించాడంటే, మరణాన్ని కూడ దాటి అగ్ని రథంలో తాను వెళ్లిపోయి దేవునితో ఉండే అవకాశాన్ని సహా దేవుడు అతనికి ప్రసాదించాడు. నిజంగా, ఉరుమువంటి తీవ్రమైన ధ్వనిగాను, ఇశ్రాయేలు నడుమ వేగముగా వీచు అగ్నిగాను, సుడిగాలిలో గిర గిర తిరుగు యింటి గాను అతడున్నాడు.

ఇశ్రాయేలు చరిత్ర యొక్క కీలక పరిస్థితుల కలయికలో అతడు దేవుని యొక్క ఒక్కడైన సైన్యముగా ఉండిపోయాడు. దుష్టుడైన అహాబును, దుర్మార్గురాలైన యెజెబెలును దాదాపుగా ఇశ్రాయేలీయంతటి మీదికి బయలు దేవతారాధనను తెచ్చారు. దేశము దాని ఆత్మసంబంధమైన మరణ పడకలో ఉంది. విగ్రహారాధనయనే పక్షవాతంచేత ఇశ్రాయేలు తీవ్రంగా బంధింపబడడం మాత్రమే కాదు, మరణకరమైన వ్యాధి యూదాకు కూడ వ్యాపిస్తుంది. భక్తిగల దేవుని ప్రజలు కరవయ్యారు. బురదతో కూడిన పొలములో రత్నాన్ని కనుగొన ప్రయత్నించినట్టు యెహోవాను నిజంగా ఆరాధించేవారిని కనుగొనడం తటస్థించుతుంది. ఎవరేని ఒకరు రంగ ప్రవేశం చేసి వ్యత్యాసాన్ని కనుపరచడం మీద ఇశ్రాయేలు భవిష్యత్తు ఆధారపడినట్టుంది – రేగుతున్న దుష్టత్వపు అలలను అడ్డుకొని బలీయంగాను ఆత్మ సంబంధమైన గోడగాను గట్టిగా నిలిచే ఒక అసాధారణమైన వ్యక్తి అవసరమైయున్నాడు. ఎవరే నిలువని సమయంలో, సత్యం కొరకు బలంగా నిలువగలిగే ఒక వ్యక్తి ఇశ్రాయేలుకు అత్యవసరంగా కావలసియుంది. ఆలాటి మనిషిగా ఉండడానికి దేవుడు ఏలీయాను ఏర్పరచుకున్నాడు, వినయమైన విధేయతతో ఏలీయా ఆయన తీర్మానాన్ని అంగీకరించాడు.

తన ప్రజలను దేవుడు తన యొద్దకు మరలించుకొనడానికి ఎల్లవేళలా మనుష్యులను ఉపయోగించుకొనడమే దేవుని పద్ధతి – సాధారణమైన మనుష్యులను కాదు, పరిశుద్ధులైన మనుష్యులను. ఆలాటి ప్రజలు కఠినమైన క్రమశిక్షణతో జీవించుతూ, లోకం గొప్పగా ఎంచే విలువలను అపహాస్యం చేస్తారు. దేశవ్యాప్తంగా విస్తరించిన విగ్రహారాధనను, పాపపు కసువు కుప్పలనుండి బయలువెడలుతున్న కుళ్లిపోయిన దుర్గంధమును (దుర్వాసనను) పారద్రోలే పవిత్రమైన, ఆత్మసంబంధమైన శ్వాసను దేవుని పవిత్రమైన సహవాసంతో వారు పంచుకుంటారు.

ఏలీయా తిష్బీయుడు, ఒకవేళ అతడు గలిలయలోని తిష్బీయలో జన్మించి యుంటాడేమో; అయితే అతడు గిలాదులో నివసించాడు (1 రాజులు 17:1). అతడు చర్మపు చొక్కాను, లేక ఒంటె రోమపు వస్త్రాన్ని ధరించుకునేవాడు. అతడు దానిని తన భుజాలమీద వేసికొనేవాడు కాబోలు మరియు చర్మపు నడికట్టుతో దాన్ని తన నడుము చుట్టు వేసికొనేవాడు. దుప్పటితో తన ముఖం కప్పుకున్నట్టుంది (1 రాజులు 19:13; 2 రాజులు 1:8). అతడు బలిష్ఠుడు, ధైర్యశాలి, అతడు నాజూకులేని, ఖండితమైన, స్వతంత్రమైనవాడై దూరంగా తొలిగియుండేవాడు, స్థానికునిగా చేయబడే ఏ బంధకాలు

అతనికి లేనందున, గొప్ప దూరాలు త్వరితంగా మారుతున్నట్టు అతడు కన్పిస్తాడు, శీఘ్రంగా కన్పిస్తాడు, శీఘ్రంగా మాయమౌతాడు. అతని ప్రవచన పరిచర్య క్రీ.పూ. 918–897ల్లో ఇరవై ఒక్క సంవత్సరాల కాలం సాగింది.

ఏలీయా జీవించిన విశేషమైన కాలంలో కేవలం ఒక వర్తమానికుడు మాత్రమే గాక, అద్భుతాలు సహితం అవసరమయ్యాయి.[1] విమోచనా చరిత్రలో నాలుగు అద్భుతములు జరిగిన కాలాల్లో, ఏలీయా కాలంలో జరిగిన మానవాతీత కార్యాలు రెండవ కాలానికి చెందినవైయున్నాయి.[2] యెహోవాయందలి భక్తికిని బయలు ఆరాధనకు మధ్య జరుగుతున్న చావు బ్రతుకుల పోరాటంలో ఈ వరుసగా జరిగిన అద్భుతాలు అవసరమయ్యాయి. దేవుని ధర్మశాస్త్రానికి ఉత్తర రాజ్యపు జనుల విశ్వాస్యత ఒక పెద్ద ప్రశ్నగా బయలుపడింది. ఇశ్రాయేలు చరిత్రలో ఈ కాలాన్ని గూర్చి జేమ్స్ ఇ. స్మిత్ యిలా రాశాడు:

> ఈ కాలం ఒక వర్తమానికుని డిమాండ్ చేసింది; ఆ వర్తమానికునికి పరిచయం కలిగించే యోగ్యతా పత్రాలు అవసరమైయున్నాయి. ఆ యోగ్యతా పత్రాలు అద్భుతాలు మాత్రమే అయ్యుంటాయి. యెజెబెలు యొక్క ఎనిమిదివందల యాభైమంది ప్రవక్తలను, యాజకులను ఎదిరించడానికి ఏలీయా, ఎలీషాలు జరిగించిన మహా ఘనమైన అద్భుతాలు మాత్రమే చాలినవైయుంటాయి. మహా గొప్ప ప్రవక్త బహు చెడ్డదైన కాలంకొరకు భద్రం చేయబడ్డాడు.[3]

దైవజనుడైన ఏలీయా దుఃఖ స్థితిలోనికి తన్నుతాను నెట్టుకున్నాడు. అతడు లేకుండినట్టయితే, ఇశ్రాయేలులో దేవుని పని భంగమైపోయేదే.

మహా గొప్ప దైవజనులలో ఏలీయా ఒకడైయుండినందున, "ఏలాటి హృదయం అతనికి ఉంది?" అని మనం అడుగవలసియుంటుంది. ఒకని హృదయాన్ని చూచేవరకు మనం ఆ వ్యక్తిని నిజంగా చూడలేం. గొప్పవారికి గొప్ప స్వభావాలున్నాయనేది విదితమే. వారు లోపలినుండి బయటికి చేయబడ్డారే గాని వెలుపలినుండి లోనికి చేయబడినవారు కారు. భక్తిగల ఆలోచనతో ఎల్లవేళలా గొప్పతనం ఎదుగుతూ ఉంటుంది, అవి కండరాలు ఉబ్బడం కాదు. నిజమైన శక్తి హృదయం యొక్క బలముతో వస్తుందే గాని వ్యాయామ సంబంధమైన పరాక్రమంతో కాదు.

ఏలీయాను గూర్చి దాఖలు చేయబడిన ఎనిమిది సంఘటనలను అతని ఆత్మ సంబంధమైన హృదయపు x-ray మనకు చూపుతుంది. ఈ సంఘటనలవైపు మనం చూస్తుండగా, ఒక మనిషి దేవుని సేనగా ఒకనికి ఏమి చేస్తుందో మనం లోపలికి చూడగలం.

## హృదయపు లక్షణం: శీలం

ఏలీయా హృదయాన్ని మనం తెలిసికొనడానికి ఆరంభ స్థలం దేవునితో అతని ఆత్మసంబంధమైన స్థితి ఏకమైయుండడం. అతనికి నిజమైన శీలం ఉంది, దేవునితో గల సరియైన సంబంధంనుండి అది ఉద్భవిస్తుంది. అతడు తన పేరుకు తగినట్టు

జీవించాడు, ఏలీయా అంటే, "యెహోవా నా దేవుడు" అని అర్థం. మరో విధంగా చెప్పాలంటే, అతడు యెహోవా సేవకుడు.

తన ప్రార్థనా జీవితంలోను, దేవునితో అతని దైనిక నడకలోను ఏలీయాను గూర్చిన ఈ సత్యం బయటికి వస్తుంది. అతడు దేవుని ఎరుగును, దేవునితో మాట్లాడేవాడు, దేవునితో జీవించేవాడు. కొన్నిసార్లు భౌతికమైన సంబంధం విహీనత నొందినా, పరలోక సంబంధమైన బాంధవ్యాన్ని అతడు ఎన్నడూ కలిగి ఉండకపోలేదు. అతడు దేవుని గూర్చి మాట్లాడినవాడే కాదు, కాని అతడు దేవునితో మాట్లాడినవాడైయున్నాడు. అతడు కేవలం దేవుని గూర్చి ఆలోచించనివాడే కాదు, కాని ఈ లోకం గుండా తన మార్గాన్ని అతడు పరలోకపు దేవునితో మహా గొప్ప స్నేహాన్ని సమకూర్చుకున్నాడు.

యెజెబేలను తన భార్య ప్రభావంతో, అహాబు తూరు యొక్క దేవతయైన బయలును ఆరాధించడానికి దించబడ్డాడు. అట్టి కీలక సమయంలో, యెహోవాను అతడు విసర్జించినందుకు, అతని ఎదుట ఏలీయా వర్ష లేమిని ప్రవచించాడు (17:1). వచ్చిన కరవువలన, కెర్రోను వాగునొద్దకు ఏలీయా వెళ్లాడు. అక్కడ అతడు కాకోలములచే పోషింపబడ్డాడు (17:6). ఆ వాగు ఎండిపోయినప్పుడు, తూరుకు ఉత్తరముగా మధ్యధరా సముద్రపు తీరముననున్న సారెపతు అను గ్రామానికి అతడు పోనాదేశింపబడ్డాడు (17:9). తనకు పోషణాధారముగా ఉండుటకు అతడు ఒక విధవరాలి యొద్దకు పంపబడ్డాడు. ఆ విధవరాలు అతనికి నీళ్లు యివ్వ పోబోతుండగా, ఒక అప్పమును కూడ తనకు తెమ్మని చెప్పి, దేవునియందు నమ్మికయుంచుమని అతడు ఆమెను అడిగాడు.

> అప్పుడు ఏలీయా ఆమెతో ఇట్లనెను, భయపడవద్దు, పోయి నీవు చెప్పినట్లు చేయుము; అయితే అందులో నాకొక చిన్న అప్పము మొదటచేసి నాయొద్దకు తీసికొనిరమ్ము, తరువాత నీకును నీ బిడ్డకును అప్పములు చేసికొనుము. "భూమిమీద యెహోవా వర్షము కురిపించువరకు ఆ తొట్టిలో ఉన్న పిండి తక్కువకాదు; బుడ్డిలో నూనె అయిపోదని ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా సెలవిచ్చియున్నాడు" (17:13, 14).

ఆ విధవరాలు ఏలీయాచే నడిపింపబడినదై తన చివరి నీటిని, తన చివరి భోజనాన్ని అతనితో పంచుకుంది. కరవు అంతమయ్యేవరకు ఆమె తొట్టిలో పిండి తక్కువ కాకుండను ఆమె బుడ్డిలో నూనె తక్కువ కాకుండను దేవుడు చూచుకున్నాడు (17:15, 16; లూకా 4:24–26). ఏలీయా పరిచర్య అంతటిలో ఈ ప్రత్యేక సంఘటనలు ప్రవక్తకు దేవునితో ఉండిన సన్నిహితమైన సంబంధం గూర్చి తెలియబడకపోదు.

ఆమె కుమారుడు చనిపోయినప్పుడు, తాను చేసిన ఏదో యొక పాపాన్ని బట్టి అది సంభవించినట్టు ఆ విధవరాలు తీర్మానించుకుంది (17:18). ఏలీయా ఆ బిడ్డను మేడ గదిలోనికి తీసికొనిపోయి, ప్రార్థనయందు నిమగ్నుడయ్యాడు, దేవుడు ఆ బిడ్డను బ్రతికించునట్లు ఆయనయందు నమ్మికయుంచాడు. లేఖనముల రూప చిత్రం ద్వారా, ఆ బిడ్డ ప్రాణంకొరకు ఏలీయా ప్రార్థించిన దాన్ని దేవుడు మనలను చూడనిచ్చాడు. అది ఎంతటి ప్రదర్శింపబడిన దృశ్యమైయుంది! దేవుడు ఏలీయా ప్రార్థన నాలకించి ఆ బిడ్డను బ్రతికించాడు.

> యెహోవా ఏలీయా చేసిన ప్రార్థన ఆలకించి ఆ చిన్నవానికి ప్రాణము మరల రానిచ్చి నప్పుడు వాడు బ్రదికెను. ఏలీయా ఆ చిన్నవాని తీసికొని గదిలోనుండి దిగి యింట ప్రవేశించి వాని తల్లికి అప్పగించి, "ఇదిగో నీ కుమారుడు; వాడు బ్రదుకుచున్నాడని చెప్పగా" ఆ స్త్రీ ఏలీయాతో, "నీవు దైవజనుడవై యున్నావనియు నీవు పలుకుచున్న యెహోవామాట నిజమనియు ఇందుచేత నేనెరుగుదు ననెను" (17:22-24).

ఈ అద్భుత సంఘటననుండి, మనమందరము చూడగలిగినట్టే, ఏలీయాను గూర్చిన రెండు సత్యాలు ఆ స్త్రీ చూడగలిగింది: ఏలీయా జీవితం యొక్క అధికారపూర్వకమైన శీలము, ఏలీయా పలికిన మాటల యొక్క దైవిక స్వభావము.

అన్నిటికి పైగా, ఆత్మసంబంధమైన స్థితికి బదులుగానుంచగలదేదియు లేదని ఏలీయా మనకు ఉపదేశిస్తున్నాడు. సిద్ధాంతపరంగా తుపాకి గొట్టమంత తిన్నగా ఉండవచ్చు కాని ఆత్మసంబంధంగా తుపాకి గొట్టమంత ఖాళీగా కూడ ఉండవచ్చు. తనకు తానే దేవుని నెరుగకయు, ఆయనతో నడచుట ఎరుగకయు ఉండినప్పుడు, యితరులకు ఉపదేశింప ప్రయత్నించేవానికంటే ఎక్కువ దైన్యమైన మరి దేనినైనా నీవు ఆలోచించగలవా? నిజమే, సువార్తికుడు ఎలాటివాడైనా, కొన్నిసార్లు దేవుడు యితరులను క్రీస్తునొద్దకు నడిపిస్తాడు, కాని అది మినహాయింపే గాని, విధానం (లేక చట్టం) కాదు. ఇతరుల ఆత్మ సంబంధమైన అవసరతలను నేను తీర్చ "ప్రయత్నించక ముందు" నా విషయమై నేను "జాగ్రత్త" కలిగియుండాలనే ఆత్మసంబంధమైన తీర్మానం స్థిరమైనదిగా ఉండాలి (1 తిమోతి 4:16).

అతడు ఎల్లప్పుడు ప్రతి ఉదయం 5:00 గంటలకు మేల్కొని, తన స్టడీ చేసి, ఆ దినపు పనికొరకు ప్రార్థించేవాడని Batsell Barrett Baxter భార్య చెప్పింది. అతనికి మూడు పనులున్నాయి: David Lipscomb University Bible Department head; Hillsboro church of Christ ప్రసంగ వేదిక ప్రసంగీకుడు, "Herald of Truth" TV మరియు రేడియో ముఖ్య ప్రసంగీకుడు. 20వ శతాబ్దపు బహు ఉత్తమమైన ప్రసంగీకుడై యున్నట్టు సహోదరులందరు అతని గూర్చి తలంచుతారు. అంతటి ప్రభావం కలిగినవాడై యున్నట్టుగా అతన్ని చేసిందేమి? అది కేవలం సామర్థ్యమేనా? అది అతనికున్న మాట నిజమేననుకో. అతడు ఒక తపాలా స్టాంపును గూర్చి మాట్లాడియు తన శ్రోతలకు కన్నీళ్లు తెప్పించేలా నిష్కపటంగాను కరుణారసంగాను మాట్లాడగలడు. "మెసొపొతమియా" అని అతడు ఎంతగా పలుకగలడంటే, "హల్లెలూయా" అని నీవు చెప్ప యిష్టపడేలా అనగలడు! ఏదియెలాగున్నా, తన సహజమైన లేక సంపాదించిన సామర్థ్యం మీద కాక, అతని నిజంగా దైవజనుడైయున్న దానిలో తన బలమున్నట్టు సహోదరులు Baxterను ఎరిగినవారికి తెలుసు.

Marshall Keeble జీవితపు చివరి భాగంలో, Willie Cato ఆ గొప్ప సువార్త ప్రసంగీకునితో తిరిగాడు. సహోదరులు కీబుల్ నలభైవేల మందిని క్రీస్తునొద్దకు నడిపించడానికి తన జీవిత కాలంలో సాధనమైయున్నాడు. ఆ రాత్రి వారు పడకలకు వెళ్లక ముందు మోకరించి ప్రార్థించాలని సహోదరుడు కీబులు నిర్బంధించేవాడని సహోదరులు Cato అన్నాడు. రాత్రులు మెలకువ వస్తే, తిరిగి పడకమీదికి వెళ్లక ముందు,

సహోదరులు కీబుల్ మరోసారి మోకరించి ప్రార్థించిగాని తిరిగి పడక ఎక్కడట. “అతడు పడకనుండి ఎన్నిసార్లు లేచినా, అన్నిసార్లు కూడా తన పడక ప్రక్క మోకరించి ప్రార్థించ కుండ పడక ఎక్కడని” సహోదరులు Cato అన్నాడు.

దేవుని ప్రజలు ఆయా సమయాల్లో, ఆయా సందర్భాల్లో (స్థలాల్లో) ప్రార్థిస్తారు; అయితే వారికందరికి సాధారణంగా ఉండేది – వారు క్రమంగాను, నిజాయితిగాను ప్రార్థన చేస్తారు. తమ బలాన్ని వారు దేవునియందు కనుగొంటారు. “వారు ప్రార్థనయందు నమ్మికయుంచరు, అయితే వారు దేవునియందు నమ్మికయుంచుతారు” అని చార్లెస్ హోడ్జ్ గారు మనకు జ్ఞాపకం చేస్తారు. డివోషన్స్ మీద నమ్మికయుంచరు; గాని దేవునియందు భక్తి కలిగియుండుటయందు నమ్మికయుంచుతారు. దేవుని జతపనివారుగా, వారు దేవునితో నడుస్తారు, దేవునితో పని చేస్తారు.

## హృదయపు లక్షణం: దృఢ నమ్మకం

ఏలీయాలో కన్పించే హృదయం యొక్క మరొక లక్షణం దృఢ నమ్మకం. తాను ఏమి నమ్ముతున్నాడో నిరంతరం ప్రశ్నార్థకంగా మారిపోయే మనిషి కాడు. అయితే అతడు ఆశ్చర్యార్థకమైన పాయింటైయున్నాడు. ఏది నమ్మాడో దానిచే అతడు కదిలింపబడ్డాడు; అతడు దేనియందు నమ్మికయుంచాడో దాని విషయమై ఏదైనా చేయడానికి అతడు దానిచే ప్రేరేపింపబడ్డాడు. రాజైన అహాబుతో మాట్లాడినప్పుడు అతడు కనుపరచిన దృఢమైన నమ్మికను చూడు: “ఇశ్రాయేలు దేవుడైన ఆ యెహోవా జీవముతోడు నా మాట ప్రకారము గాక, యీ సంవత్సరములలో మంచైనను వర్షమైనను పడదని ప్రకటించెను” (17:1).

అహాబు రాజనియు, ఏలీయా జీవ మరణములనే వాటిమీద అధికారము గలవాడై యున్నాడనియు గుర్తుంచుకో! యేసునుగూర్చి మన స్నేహితులతో మాట్లాడ మనం పంపబడినప్పుడు మనం చలిస్తాం, వణకుతాం. వారు యింట ఉండకపోతే మంచిదని మనం రహస్యంగా తలంచవచ్చు. యెజెబెలువంటి భార్యగల రాజును గద్దించడానికి మనం పంపబడితే ఏమి జరుగుతుంది? దేవుని సత్యముచే ఉక్కువలె బహు గట్టిగా చేయబడిన కనీసపు హృదయం కావాలని చెప్పవలసియుంటుంది.

తరువాత తన పరిచర్యలో, యెహోషాపాతుతో సహ ఏలికయైయుండిన యూదా యొక్క యెహోరామును అడ్రస్ చేస్తూ ఏలీయా ఒక డాక్యూమెంటును వ్రాశాడు. ఆ డాక్యూమెంటులో, యెహోషాపాతు జీవిత కాలంలో అతడు చేసిన పాపముల నిమిత్తమే గాక, యెహోషాపాతు మరణానంతరం అతడు చేసిన హత్యల నిమిత్తమై దైవికమైన తీర్పుతో యెహోరామును బెదిరించుతూ ఆ డాక్యూమెంటులో వ్రాశాడు.

> అంతట ప్రవక్తయైన ఏలీయా యొక పత్రిక వ్రాసి అతనియొద్దకు పంపెను, “నీ పితరుడగు దావీదునకు దేవుడైన యెహోవా సెలవిచ్చునదేమనగా, ‘నీవు నీ తండ్రియైన యెహోషాపాతు మార్గములందైనను యూదారాజైన ఆసా మార్గములందైనను నడువక ఇశ్రాయేలు రాజుల మార్గమందు నడచి అహాబు సంతతివారు చేసిన వ్యభిచారముల

చొప్పున యూదాను యెరూషలేము కాపురస్థులను వ్యభిచరింపజేసి, నీకంటె యోగ్యులైన నీ తండ్రి సంతతివారగు నీ సహోదరులను నీవు చంపియున్నావు. కాబట్టి గొప్ప తెగులుచేత యెహోవా నీ జనులను నీ పిల్లలను నీ భార్యలను నీ వస్తువాహనములన్నిటిని మొత్తును. నీవు ఉదరమున వ్యాధి కలిగి మిక్కిలి రోగివైయుందువు; దినక్రమేణ ఆ వ్యాధిచేత నీ పేగులు పడిపోవును' " (2 దినవృత్తాంతములు 21:12-15).

ఆలాటి ఒక ఉత్తరం వ్రాయడానికి కావలసిన దృఢ విశ్వాసమును గూర్చి ఒక్కసారి ఆలోచించి చూడు.

మా పట్టణంలోనుండి బూతు బొమ్మలను తోలివేయడానికి కొన్ని సంవత్సరాల క్రిందట బెన్ బెర్రీచే నడిపింపబడిన సియర్‌సి, ఆర్కన్‌సాస్‌లోని సంఘాలు పూనుకొన్నాయి. ఈ పనిని సాధించడానికి అనేకమంది జనులు కలిసి వచ్చారు. న్యూస్ స్టాండ్స్‌లోనుండి ఈ మురికిని త్రోసివేయడానికి ఒక మనిషి యొక్క దృఢ విశ్వాసము ఆరంభంగా నిలిచియుంది. దాన్ని వర్ణించడానికి అతడు స్థానిక సంఘాల యెదుట నిలిచాడు, జనుల మనస్సులకు అది ఏమి చేస్తుందో అతడు తెలిపాడు, ఈ కుప్పను మన పట్టణంనుండి లేకుండ చేయడానికి ఏమి చేయాలో అతడు అవుట్‌లైన్ వేశాడు. దాని విషయమై ఏమి చేయాలనే దానితో మిగిలిన మనం ఏకీభవించుతాం. అయితే మనం ఎందుకు ముందుగా మార్గం చూపలేదు? జవాబు నీకే తెలుసు: దృఢ నమ్మిక! బెన్ ఒప్పింపబడ్డాడు, మనం ఒప్పింపబడలేదు. దాని విషయంలో ఏదో యొకటి చేయబూనినంతగా అక్కర కలిగి అతడు మనలను నడిపించినందుకు నేను సంతోషిస్తున్నా.

ఇశ్రాయేలులో బయలు దేవత ఆరాధన యొక్క చబుకుల దెబ్బలను హ్యాండిల్ చేయాలంటే, యథార్థవంతుడైన ఏ ఇశ్రాయేలీయుని చేతను విగ్రహారాధనను ఓర్చుకొనకుండేలా నమ్మించే ఒక మనిషి దేవునికి అవసరమైయున్నాడు. అతని దృఢ విశ్వాసం ఎంతగా ఉండాలంటే, అతడు యితరుల యెదుటను, రాజుల యెదుటను సహితం దేవుని శక్తిచే ఏ మోమాటం లేనివాడై నిలిచియుండాలి. డబ్బుతో గాని, మానవ టేలెంట్‌తో గాని, లేక లౌకిక విద్యతో గాని అతడు దాన్ని సాధించలేడు. ప్రదర్శింపబడిన దైవ సత్యంచేతనే గాని మరి దేనిచేతను విప్లవకరమైన పరిస్థితి రాదు. ఏలీయా మీద దేవుడు ఈ బాధ్యతా వస్త్రాన్ని వేసినవాడై, ఏలీయా దాన్ని చేయ నిశ్చయతగలవాడై యుండగా, "వెళ్లి వారికి కనుపరచుమని" ఆయన చెప్పాడు.

## హృదయపు లక్షణం: ధైర్యము

ఏలీయా హృదయము యొక్క మరోస్థితి ధైర్యం. దృఢ విశ్వాసానికి ఫలితంగా వచ్చిన ధైర్యం ఒకని దృఢ విశ్వాసపు లోతులలోనుండియు, శక్తిలోనుండియు ఊటల్లోనుండియు బలం పుంజుకొంటుంది. దాని విషయమై దృఢ విశ్వాసం లేనప్పుడు దానిపట్ల ధైర్యం ఎందుకు కనుపరచాలి? ధైర్యం దృఢ విశ్వాసంనుండి రాకుంటే, అది కేవలం మృగ సంబంధమైనదియు, జీవిత ధర్మములేని, లక్ష్యములేని ఉత్సాహమై యుంటుంది. యెహోవా దేవునియందలి నమ్మకంలో అతని ధైర్యము స్థిర నివాసం ఏర్పరచుకొన్నదై, ఇశ్రాయేలును తిరిగి యెహోవా ఆరాధనకు మళ్లించు అవసరతగలదై ఉంది.

$3\frac{1}{2}$ సంవత్సరాల వర్షలేమి తరువాత (1 రాజులు 18:1; లూకా 4:25; యాకోబు 5:17), తిరిగి అహాబును చూడ వెళ్లినట్టు దేవునిచే ఏలీయా నడిపింపబడ్డాడు. కర్మేలు పర్వతంనొద్ద దృశ్యం దీనివెంట వస్తుంది – పందెం, యెహోవాకును, బయలుకును మధ్య యుద్ధం. వారి నాట్యంతోను, కర్మకాండతోను, తమ్మును తాము రక్కుకొనడంతోను బయలు యొక్క దేవత్వాన్ని రుజువు చేయడానికి దాని యాజకులు దినమంతా ప్రయాసపడ్డారు గాని, వారు సంపూర్ణంగా విఫలులయ్యారు. జనుల దయయు, వారి తిరస్కారాన్ని పొందడంలో వారు సఫలులయ్యారే గాని, వారి నమ్మికను వారు ఏ మాత్రం పొందలేకపోయారు.

అప్పుడు ఏలీయా జనులను ఒక ప్రాచీన దేవుని బలిపీఠం చుట్టు పోగుచేశాడు. యెరూషలేములో ఆరాధింప వెళ్లకుండ ఆటంకపరచబడిన ఇశ్రాయేలు పది గోత్రములలోని భక్తిగలవారిచే అది నిలుపబడినదైయుండవచ్చు. ఎవరో దాన్ని పడగొట్టారు. ఏలీయా దాన్ని రిపేరు చేశాడు. దానికై అతడు పండ్రెండు రాళ్లు తీసికొన్నాడు. ఈ విధంగా, ఇశ్రాయేలు రెండు రాజ్యాలుగా విడిపోవడం దైవికమైన సంకల్పాన్ని అనుసరించింది కాదని ఏలీయా సాక్ష్యమిచ్చాడు (18:31). మోసం అనేదానికి ఏ విధమైన చోటు లేకుండ తొలిగించి, బలిపీఠము మీదనున్న బలిని నీళ్లతో తడపడానికి అతడు జనులకు సెలవిచ్చాడు. ఈ సిద్ధపాటులన్నీ అతడు చేసిన పిమ్మట, ప్రార్థనలో అతడు దేవునికి విన్నవించుకొన్నాడు. అగ్ని దిగి వచ్చి బలిని దహించింది, బలిపీఠాన్ని కూడ పాడుచేసింది. యెహోవా తన ప్రసన్నతను, తన వాస్తవికతను, తన శక్తిని నిశ్చయం చేశాడు. బయలు ప్రవక్తలు మోసగాండ్రయినట్టు రుజువు చేయబడ్డారు. వారిలో ఒకనినైనను తప్పించుకొని పోనియ్యక, కీషోను వాగు దగ్గర వారినందరిని ఏలీయా సంహరింప నాజ్ఞాపించెను (18:1–40; ద్వితీయోపదేశకాండము 17:2–5).

జనులు యెహోవాను గుర్తించి యెహోవా ప్రవక్తకు లోబడిరి. దేవుని ప్రత్యుత్తరం మేఘాలు కమ్ముకొని రావడంలో సూచనగా యివ్వబడింది. ఆ దేశపు ఏలికగా రాజును ఘనపరచడానికిగాను, ఏలీయా తన నడుము కట్టుకొని యెజ్రెయేలు గుమ్మమునొద్ద తన రథములో కూర్చుండిన అహాబు ఎదుటికి గొప్ప బలముతో వచ్చాడు (18:41–46).

ఏలీయా ధైర్యాన్ని నీవు అభినందించావా? అతడు నెమ్మదిగా బలిపీఠాన్ని బాగుచేయడం, బలిని సిద్ధపరచడం, అగ్ని దిగివచ్చేలా ప్రార్థించడం అనేవాటిని ఊహించి చూడు. అది ధైర్యం. ఆలాటి ధైర్యం – సమర్పింపబడిన ఆత్మసంబంధమైన ధైర్యం. అర్థరహితమైన ధైర్యాన్ని ఏలీయా ప్రదర్శించలేదు, కాని దేవునియందలి నమ్మికవలన ఉద్భవించిన ధైర్యం. ఆ సందర్భం యిచ్చిన రుజువును చూచి ఆ పర్వతం మీద నిలిచియున్న ఎవడు ప్రవక్త యొక్క ధైర్యాన్ని ప్రతిఘటిస్తాడు? ఆలాటివాని హృదయం పాషాణంతో చేయబడియుండవచ్చు!

తన ప్రవక్తలు నశింపజేయబడినందుకు కోపోద్రేకురాలైన యెజెబెలు ఏలీయాను చంప శపథం చేసింది, ఏలీయా హోరేబు పర్వతానికి పారిపోయాడు. అక్కడ మోషేవలె, నలువది దివారాత్రులు దైవికంగా ఆదరించబడ్డాడు (నిర్గమకాండము 24:18; 34:28;

ద్వితీయోపదేశకాండము 9:9, 18; 1 రాజులు 19:8). ఈ సమయంలో ఏలీయా తన దీనస్థితిలో కన్పిస్తాడు. అతడు పోయి బదరీ వృక్షము క్రింద కూర్చుండి మరణాపేక్ష గలవాడై ఉన్నాడు. నిరాశ నిస్పృహలచేత ఆవరింపబడినవాడై, తాను చేయగలిగినదంతా చేసియు విఫలుడైనట్టు అతడు తలంచాడు. అతడు "తన త్రాడు యొక్క కొన భాగమున నున్నాడు." అతని నిరాశను బట్టి దేవుడతని నెమ్మదిగా మందలించాడు (19:9), తన పరిచర్య ఎలా ఉండబోతుందో ముందు దర్శనాన్ని ఆయన అతనికిచ్చాడు (19:13), తిరిగి అతని డ్యూటీకి పంపాడు. సిరియా రాజైన హజాయేలును, ఇశ్రాయేలు రాజైన యెహూను, దేశం యొక్క విగ్రహ సంబంధమైన దుష్టత్వంనుండి దాన్ని విడిపించడంలో తనకు సహాయపడే పాలివానిగా ఎలీషాను అభిషేకించుమని అతడు చెప్పబడ్డాడు (19:15–18).

ఏలీయా వెడలిపోయి వెంటనే ఎలీషాను కలిసికున్నాడు. దేవుడు తనకు అనుగ్రహించిన పనిని, కొనసాగించే పనిని ఏలీయా అతనికి అప్పగించుతూ, తన వస్త్రాన్ని అతని మీద వేశాడు (19:19–21). ఏలీయా పనిని చేపట్టాలంటే ధైర్యం అవసరమై ఉంటుంది.

నాబోతు యొక్క ద్రాక్షాతోటలో రాజైన అహాబును కలిసికొని, నాబోతును అతని కుమారులను చంపిన నేరానికి న్యాయమైన ప్రతిదండన యెజెబెలు మీదికి వస్తుందని ప్రకటించడంలో ఏలీయా ధైర్యాన్ని ప్రదర్శించాడు (21:20–24). బలహీనమైన హృదయం గలవాడు ఆలాటి పనికి పనికిరాడు. బలీయమైన హృదయం కలిగిన, ఆత్మసంబంధమైన ఉక్కు మనిషియైన ఏలీయా, బయలువెడలి, అహాబు కండ్లలో గుండ చూస్తూ దేవుని తీర్పు వచనాన్ని ప్రకటించాడు – తన స్వరంలో ఏ విధమైన వణకు లేకుండయుండవచ్చు.

> ఏ స్థలమందు కుక్కలు నాబోతు రక్తమును నాకెనో ఆ స్థలమందే కుక్కలు నీ రక్తమును నిజముగా నాకునని అతనితో చెప్పెను, … నేను నీ మీదికి అపాయము రప్పించెదను; నీ సంతతివారిని నాశముచేతును; అల్పులేమి ఘనులేమి ఇశ్రాయేలువారిలో అహాబు పక్షమున ఎవరును లేకుండ పురుషులనందరిని నిర్మూలము చేతును. … "యెజ్రెయేలు ప్రాకారమునొద్ద కుక్కలు యెజెబెలును తినివేయును" (21:19–23).

ఏలీయా చేసిన ప్రకటన కేవలం హెచ్చరిక మాత్రమే కాదు; అది నిజం. మూడు సంవత్సరాల తరువాత, రాజ గృహమును గూర్చి ఏలీయా ప్రవచించిన తీర్పు రామద్గిలాదు యుద్ధంలో అహాబు మరణంతో ఆరంభమయ్యింది (22:1–38).

అవును, ఏలీయా అసాధారణమైన ధైర్యశాలి. ఈ వివరణలను చదివే ఎవరును అతని హృదయం యొక్క సాహసాన్ని చూడకపోరు. బదరీ వృక్షము క్రింద కనుపరచిన నిరాశను మినహాయిస్తే, బయలు దేవతారాధనకు వ్యతిరేకంగా అతడు చేసిన యుద్ధం కోటవంటి బలముగల మనిషి, భీతి రహితుడై ధైర్యశాలియైయున్నాడు.

ఒకరు లేచి ప్రసంగించడానికి ముందు, "ప్రియమైన దేవా, మోమాటము గాని భయము గాని లేకుండ, క్రీస్తు సిలువ చాటున నిలిచి, మా సహోదరుడు మీ సువార్తను ప్రకటించును గాక" అని కొన్నిసార్లు సహోదరులు ప్రార్థిస్తారు. "మోమాటము గాని

భయము గాని లేక" అనే పదాలను తొలిగా ఎవరు ఉపయోగించారో! అది ఏమైనా సరే, అతనికి సరియైన భావన ఉంది. నిజమైన సువార్త ప్రసంగీకుడు ఏ ఒక్క గుంపుకు తన్ను ప్రత్యేకించుకోరాదు. "యెహోవా సెలవిచ్చునదేమనగా" అంటూ ప్రజలకు అతడు ధైర్యంగా ప్రకటించాలి. ధైర్యంలేని సువార్తికుడు వెన్నెముకలేని మనిషిని పోలియున్నాడు!

## ముగింపు

శీలము, దృఢ విశ్వాసము, ధైర్యముగల మనుష్యులను దేవుడు వినియోగించు కుంటాడని యిప్పటికి మనం గ్రహించియుంటాం. శ్రేష్ఠమైన పద్ధతులకొరకు దేవుడు చూడడంలేదు; శ్రేష్ఠమైన మనుష్యుల కొరకు ఆయన చూస్తున్నాడని E. M. Bounds వ్రాశాడు. ఆత్మసంబంధమైన దృశ్యాన్ని దేవుడు మార్చగోరినప్పుడు, దేవదూతల సమూహాన్ని ఆయన తీసికొని రాలేదు, కాని ఆయన ఒక మనిషికి ఆజ్ఞ జారీచేశాడు. అతడు కేవలం ఒక సాధారణమైన మనిషి కాదు; అతడు ఏలీయా – కఠినమైన, ఆత్మసంబంధమైన యోధుడు – సామాన్యులు బయలుకు మ్రొక్కుతూ ఉండగా, అతడు దేవునితో నడిచినవాడు. అధికారము, బాధ, లేక జనాభిమానంవలన భయపెట్టబడేవాడు కాడు, భయముచేత యితరుల హృదయాలు కృంగిపోతున్న సమయంలో అతడు శౌర్యముగల దైవ జనుడుగా నిలిచియున్నాడు. చేయవలసినదంతా ఏలీయా సాధించలేదు, కాని ఆ దేశము వెళ్లుతున్న దిశను మార్చడానికి దేవుడు అతనిని ఉపయోగించుకున్నాడు. కొంత కాలం అతడు దేవుని ఒక మనిషి సైన్యమైయున్నాడు. ప్రాచీన ఇశ్రాయేలుకు ఆత్మసంబంధమైన నూతన దినాన్ని తెచ్చుటకు దేవుడు ఏలీయాను వాడుకున్నట్టు పాత నిబంధన పండితులు అంగీకరిస్తారు.

ఏలీయా ఏలాటి లక్షణముగల మనిషియైయున్నాడో చూడక తప్పిపోవద్దు. మోషేకును, బాప్తిస్మమిచ్చు యోహానుకును మధ్యగల ఏ ప్రవక్తయైన అతనితో అరుదుగా సరితూగుతారు. హనోకుకు మాత్రమే ప్రసాదింపబడిన ఘనత (ఆదికాండము 5:24) అతనికి మాత్రమే దక్కింది – మరణం చూడక కొనిపోబడడం – అతని సేవకుడైన ఎలీషాతో యొర్దాను నదికి తూర్పువైపున ప్రయాణం చేస్తున్నప్పుడు, అగ్ని రథమును గుఱ్ఱాలును అతనికి కన్పించాయి. దేవుడు సుడిగాలిలో ఏలీయాను కొనిపోయాడు. వారి ఆత్మలు తిరిగి పరదైసులో కలిసికొనే పర్యంతం ప్రవక్తలు యిరువురు వేరుచేయబడ్డారు (2 రాజులు 2:1–12).

ప్రభువు యొక్క భయంకరమైన మహా దినము రాకముందు దేవుడు ఏలీయాను పంపుతాడనే ప్రవచనం పాత నిబంధన యొక్క చివరి రెండు వచనాల్లో ఉంది (మలాకీ 4:5, 6). ఈ ప్రవచనం బాప్తిస్మమిచ్చు యోహానునందు నెరవేర్చబడినట్టు క్రొత్త నిబంధన వివరిస్తుంది. అతడు తిష్బీయునివలె వినయమైన దుస్తులలోను, ఆకారంలోను ఉంటాడు (మత్తయి 3:4; మార్కు 1:6), మరియు నమ్మికయందును, పనిలోను అతడు అలాగే కన్పిస్తాడు (మత్తయి 11:11–14; 17:10–13; మార్కు 9:11–13; లూకా 1:17).

పేతురు, యాకోబు, యోహానుల ఎదుట మన ప్రభువు రూపాంతరం పొందినప్పుడు, మోషే ఏలీయాలతో మాట్లాడుతూ ఆయన తన మహిమలో ప్రత్యక్షమయ్యారు (మత్తయి

17:3, 4). ప్రత్యేకమైన సందర్భంలో శ్రేష్ఠులైన ఆ ముగ్గురిలో ఏలీయా ప్రత్యక్షమవ్వడం ఆ ప్రవక్త జీవితం యొక్క ఘనతను చాటుతుంది. ఒక వ్యక్తిని పరిచర్య కొరకు ఒంటరిగా నిలిపి సహేతువు లేకయే దేవుడు అతని ఘనపరచాడు.

నిజమైన గొప్పతనానికి దగ్గర మార్గాలు ఏవీలేవు. ఏలీయా దేవునికి ఒక మనిషి సైన్యమైయుండి, అతడు దేవునితో సన్నిహితంగా నడిచిన కారణాన "ఇశ్రాయేలుకు రథములును, రౌతులునైయున్నాడు" (2 రాజులు 2:12 చూడు). ఈ లోకంలో వ్యత్యాసంగా ఉండునట్లు ఏలీయా మనలను ప్రేరేపించినట్టయితే, మార్కెట్టు స్థలానికి మనం పరుగెత్తి మార్పుకొరకు కేకలు వేసినంత మాత్రాన మనం వ్యత్యాసంగా కన్పించమని గుర్తుపెట్టుకో. యుద్ధం ముగియక ముందు మనం అలా చేయవలసి వచ్చునేమో, కాని మొదట హృదయ అంతరంగములోనికి ప్రవేశించి దాన్ని నూతనపరచుకొనడం జరుగవలసియుంటుంది. సరియైన హృదయం గల వ్యక్తిద్వారానే ఆయన కోరుకున్న దానిని దేవుడు జరిగించుకుంటాడు.

**నేర్చుకొనవలసిన పాఠం:**
**లోకంలో సరియైన మార్పును**
**దేవుడు తీసికొని రావడానికి,**
**సరియైన మార్పు–ఏజెంటు**
**ఆయనకు కావలసియుంటాడు.**

---

సూచనలు

[1]ఏలీయా జీవితంలో పదకొండు అద్భుతాలు జతకూడి ఉంటాయి: (1) వర్షమును నిలిపివేయడం (1 రాజులు 17:1); (2) కాకోలములచే ఆహారం పొందుట (1 రాజులు 17:6); (3) పిండిని, నూనెను విస్తరింపజేయుట (1 రాజులు 17:14); (4) సారెపతు విధవరాలి కుమారుని బ్రదికించుట (1 రాజులు 17:22); (5) కర్మెలు బలిని దహించడానికి ఆకాశమునుండి అగ్ని దిగి వచ్చుట (1 రాజులు 18:38); (6) వర్షానికి ఆకాశాన్ని తెరచుట (1 రాజులు 18:45); (7) దూతచే నీళ్ల బుడ్డియు కాల్చబడిన అప్పమును యివ్వబడుట (1 రాజులు 19:5); (8) యాభై ఒక్క మందిని దహించిన అగ్ని (2 రాజులు 1:10); (9) మరొక యాభై ఒక్క మందిని దహించిన అగ్ని (2 రాజులు 1:12); (10) యొర్దాను నది నీటిని విభజించుట (2 రాజులు 2:8); (11) సుడిగాలిలో ఏలీయా కొనిపోబడుట (2 రాజులు 2:11). [2]ఆ నాలుగు కాలాలేవంటే: (1) వరుస క్రమంలో జరిగిన తెగుళ్లవలన హెబ్రీయులు ఐగుప్తు బానిసత్వంనుండి వెలుపలికి వచ్చుట, (2) ఏలీయా, ఎలీషాల కాలము, (3) మన ప్రభువు జీవితం, (4) అపొస్తలుల కార్యాలలో దాఖలు చేయబడినట్టు సంఘారంభము. [3]James E. Smith, *I & II Kings*, Bible Study Textbook Series (Joplin, Mo.: College Press, 1975), 356.